మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | మంగళవారం | 07-10-2025 | సంపుటి : 14 | సంచిక :121 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Tuesday | 07-10-2025 | Volume :14 | Issue:121 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066




**హైదరాబాద్, అక్టోబర్ 06 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు త్వరలో తెరపడనుంది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఎన్నికల షెడ్యూల్‌ను ఇవాళ (సోమవారం) ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపింది. అనంతరం నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేయనున్నట్లు పేర్కొంది.ఈనెల 13న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు ఈనెల 21 వరకు గడువు విధించింది. అలాగే స్వీకరించిన నామినేషన్లను 22వ తేదీన పరిశీలన చేయనున్నారు. నామినేషన్లు ఉపసంహరణకు ఈనెల 24 వరకూ అవకాశం కల్పించింది ఎన్నికల కమిషన్. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.




**హైదరాబాద్, అక్టోబర్ 06 (నమస్తే హైదరాబాద్)** జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ మేరకు పొలిటికల్ అడ్వర్టైజ్మెంట్లను తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉపఎన్నికకు రిటర్నింగ్ ఆఫీసర్‌గా సికింద్రాబాద్ ఆర్డీవో ఉంటారని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు ఈనెల 21వ తేదీన నామినేషన్ లాస్ట్ డేట్ ఉంటుందని స్పష్టం చేశారు. 22న నామినేషన్ల పరిశీలన జరుగుతుందని వివరించారు. 24వ తేదీ నామినేషన్ల విత్ డ్రాకు చివరి అవకాశమని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్‌లో నవంబర్ 11వ తేదీన పోలింగ్ జరుగుతుందని ఎన్నికల అధికారి తెలిపారు. 14వ తేదీన యూసఫ్ గూడలోని కోట్ల విజయ్ భాస్కర్ స్టేడియంలో కౌంటింగ్ ఉంటుందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని 139 లొకేషన్స్‌లో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌కి 980 ఓటర్లు వస్తారని స్పష్టం చేశారు. 2,400 మంది పోలింగ్ సిబ్బంది విధుల్లో ఉంటారని వివరించారు. మొత్తం 4 లక్షల ఓటర్లున్నారని పేర్కొన్నారు. పోలింగ్‌కు సరిపడా %జువీవీ%లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మొదటి లెవెల్ చెకింగ్ కూడా పూర్తయిందని తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల కోడ్ తప్పకుండా పాటించాలన్నారు. మీడియా కూడా ఎలాంటి ఫేక్ న్యూస్ టెలికాస్ట్ చేయవద్దని ఆయన కోరారు. ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు మరోసారి ఓటర్ ఐడీలను చెక్ చేసుకోవాలని ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ సూచించారు.

**పోలీసులు సిద్ధం : సజ్జనార్**

మరోవైపు జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై హైదరాబాద్ నూతన సీపీ సజ్జనార్ మాట్లాడారు.. జూబ్లీహిల్స్ బై పోల్‌కి నగర పోలీసులు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. సెక్యూరిటీ పరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. లైసెన్సుడ్ గన్ హోల్డర్స్ తమ గన్స్‌ను సబ్మిట్ చేయాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో రౌడీ షీటర్లను బైండ్ ఓవర్ చేస్తామని సజ్జనార్ వెల్లడించారు.

## కాంగ్రెస్ నేతలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు..



**హైదరాబాద్, అక్టోబర్ 06 (నమస్తే హైదరాబాద్)** ఎన్నికల కమిషన్‌కు ఎంపీ రఘునందన్ రావు ఫిర్యాదు చేశారు. ఓటర్ కార్డులను కాంగ్రెస్ నేతలు పంపిణీ చేయడంపై ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రఘునందన్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతలు ఓటర్ ఐడీ కార్డులు వంచిపెట్టే దుకాణం పెట్టుకున్నారని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ చేతుల్లోకి రావాల్సిన ఓటర్ కార్డులు.. కాంగ్రెస్ నేతల చేతుల్లోకి ఎలా వెళ్లాయని ఆయన సూటిగా ప్రశ్నించారు. బహిరంగంగా ఓటర్ కార్డులను పంచుతుంటే ఎన్నికల కమిషన్, కమిషనర్లు ఎందుకు మాట్లాడటం లేదని ఎంపీ రఘునందన్ నిలదీశారు. జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులను పంచుతున్న నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా పోటీకి ఎలా అర్హుడు అవుతాడని రఘునందన్ మండిపడ్డారు. 'నవీన్ యాదవ్‌కు ఓటర్ ఐడీ కార్డులు ఎవరిచ్చారు, కమిషనర్ ఇచ్చారా..? ఎన్నికల కమిషన్ ఇచ్చిందా..?' అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.చేస్తామంటే గగ్గోలు పెడుతున్న మేధావులు ఇలాంటి వాటి మీదా స్పందించాలని తెలిపారు. చేస్తామంటే ఓట్ల చోరీ అంటున్నారని, ఇది ఐడీ కార్డుల చోరీనా..? అని ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో ఓటర్ ఐడీ కార్డులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్‌లో ఓటర్ ఐడీ కార్డుల పంపిణీపై వెంటనే ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య కార్డుల వార్

**హనుమకొండ, అక్టోబర్ 06 (నమస్తే హైదరాబాద్)** కాంగ్రెస్– బీఆర్ఎస్ మధ్య కార్డుల వార్ నడుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ బాకీ కార్డు కౌంటర్‌గా కాంగ్రెస్ 'ధోఖా కార్డు' విడుదల చేసింది. హనుమకొండ కాంగ్రెస్ కార్యాలయంలో బీఆర్ఎస్ కా ధోఖా కార్డును కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీ, నేతలు ఈరోజు (సోమవారం) విడుదల చేశారు. బీఆర్ఎస్ గతంలో హామీలు ఇచ్చి అమలు చేయని పనులతో ధోఖా కార్డును కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీ కడియం కావ్య, నేతలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... కేటీఆర్‌కు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అవినీతిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని.. కేటీఆర్ సిద్ధమా? అని ఛాలెంజ్ చేశారు'మీ ఇంటి బిడ్డ కవిత వేసిన ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం లేదు. మాకు ఓటేసి గెలిపించిన ప్రజలకు మేము జీవితకాలం బాకీ ఉన్నాం. బీఆర్ఎస్ హయాంలో అంతా అవినీతే జరిగింది. అభివృద్ధి ముసుగులో అవినీతికి పాల్పడ్డారు. బీఆర్ఎస్ నేతలను చూసి స్టువార్టుపురం దొంగలు

2లో




## సీజేఐ గవాయ్‌పై దాడికి యత్నం.. చీకటి రోజుగా అభివర్ణించిన రేవంత్..

**హైదరాబాద్, అక్టోబర్ 06 (నమస్తే హైదరాబాద్)** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ గవాయ్‌పై జరిగిన దాడి యత్నాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఖండించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ ట్వీట్ చేశారు. దేశ న్యాయవ్యవస్థలోని అత్యున్నత అధికారిపై దాడి చేసి బెదిరించడానికి జరిగిన దుర్మార్గపు ప్రయత్నాన్ని తాను మాటల్లో ఖండించలేనని చెప్పారు. ఇది మన దేశ చరిత్రలో చీకటి రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఇటువంటి పిరికి దాడులకు తాను భయపడబోనని ధైర్యంగా ప్రకటించిన ధైర్యవంతుడైన ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ కి దేశ పౌరులతో కలిసి తాను సంఘీభావం [illegible] రాసుకొచ్చారు..సుప్రీంకోర్టులో ఓ కేసు విచారణ సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడి




చేసేందుకు ఓ లాయర్ యత్నించాడు. కేసు విచారణలో భాగంగా వాదనలు జరుగుతుండగా ఓ న్యాయవాది సీజేఐపైకి బూటు విసిరేందుకు యత్నించాడు. గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకున్నారు. దీనిపై స్పందించిన జస్టిస్ గవాయ్.. ఇలాంటి ఘటనలు తనను ప్రభావితం చేయలేవని, తాను చలించడం లేదని, ఎవరూ ఆందోళనకు గురికావొద్దని వ్యాఖ్యానించారు. అనంతరం కోర్టులో ఉన్న లాయర్లను తమ వాదనలు కొనసాగించమని జస్టిస్ గవాయ్ కోరారు.

## సీజేఐ గవాయ్‌తో మాట్లాడిన ప్రధాని మోదీ..

**హైదరాబాద్, అక్టోబర్ 06 (నమస్తే హైదరాబాద్)** సుప్రీంకోర్టులో చరిత్రలో అనూహ్య ఘటన జరిగింది. సాక్షాత్తూ చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిస్ గవాయ్‌పై ఓ లాయర్ షూ విసరడం తీవ్ర సంచలనం రేపింది. కేసు విచారణలో భాగంగా వాదనలు జరుగుతుండగా ఓ న్యాయవాది సీజేఐ గవాయ్ పైకి బూటు విసిరేందుకు యత్నించాడు. గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకున్నారు. సీజేఐ గవాయ్‌పై షూ విసిరిన వ్యక్తిని 71 ఏళ్ల కిశోర్ రాకేశ్‌గా గుర్తించారు. సనాతన ధర్మాన్ని సీజేఐ అవమానించారని కిశోర్ రాకేశ్ కోర్టులో నినాదాలు చేశారు. కాగా.. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా



లాయర్ కిశోర్ రాకేశ్‌ను సస్పెండ్ చేసింది. ఆయనకు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశారు. చాలాకాలం నుంచి సుప్రీంకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న కిశోర్ రాకేశ్ సడెన్‌గా ఇలా చేయడంతో తోటి లాయర్లు షాక్‌కు గురయ్యారు. కిశోర్ రాకేశ్‌ను విచారించిన తరువాత పోలీసులు విడిచిపెట్టారు. కేసుపెట్టడానికి సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ జనరల్ నిరాకరించడంతో పోలీసులు విడుదల చేశారు.కాగా.. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పైకి బూటు విసిరేందుకు యత్నించిన ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. సుప్రీంకోర్టు ప్రాంగణంలో ఆయనపై జరిగిన దాడి ప్రతి భారతీయుడిని ఆగ్రహానికి గురిచేసిందని.. మన సమాజంలో ఇటువంటి దూషణకరమైన చర్యలకు చోటు లేదు.. ఇది పూర్తిగా ఖండించదగినది.. అంటూ ప్రధానమంత్రి మోదీ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా గవాయ్ తో మాట్లాడినట్లు ఎక్స్ లో షేర్ చేశారు."భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ జీతో మాట్లాడాను. ఈరోజు ఉదయం సుప్రీంకోర్టు

2లో

## ట్వీట్‌కు స్పందించిన కేటీఆర్.. విద్యార్థికి సాయం



2లో

## కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య కార్డుల వార్

సిగ్గుపడుతున్నారు. బీఆర్ఎస్ పాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ధోఖా బాజ్ కార్డు విడుదల చేస్తున్నాం. కాంగ్రెస్ క్యాడర్ అంతా ఈ కార్డును డౌన్ లోడ్ చేసుకుని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. గ్రూప్-1 అభ్యర్థులు 3 కోట్ల రూపాయలు ఇచ్చారని తప్పుడు ప్రచారం చేసిన దద్దమ్మలు బీఆర్ఎస్ నేతలు. మేం చెప్పిన మాటల్లో వాస్తవం లేకుంటే మాకు శిక్ష వేయండి' అంటూ నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఎమ్మెల్యే నాయిని నాగరాజు మాట్లాడుతూ.. 'మమ్మల్ని చార్ సౌ బీస్ అంటుండు... వాళ్ల ఇంటిలోనే డెకాయిట్లు ఉన్నారు. లిక్కర్ స్కామర్స్ ఉన్నారు. టిల్లుగాడు ఆస్ట్రేలియాలో వందల ఎకరాలు కొన్నాడని సమాచారం. అందుకే మేము బీఆర్ఎస్‌కా ధోఖా బాజ్ కార్డు విడుదల చేసినం. దీన్ని కాంగ్రెస్ కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయాలి' నాయిని నాగరాజు అంటూ పిలుపునిచ్చారు.

## సీజేఐ గవాయ్‌తో మాట్లాడిన ప్రధాని మోదీ..

ప్రాంగణంలో ఆయనపై జరిగిన దాడి ప్రతి భారతీయుడిని ఆగ్రహానికి గురిచేసింది. మన సమాజంలో ఇటువంటి దూషణకరమైన చర్యలకు చోటు లేదు. ఇది పూర్తిగా ఖండించదగినది. అటువంటి పరిస్థితిని ఎదుర్కొన్నప్పుడు జస్టిస్ గవాయ్ ప్రదర్శించిన ప్రశాంతతను నేను అభినందించాను. ఇది న్యాయ విలువల పట్ల, మన రాజ్యాంగ స్ఫూర్తిని బలోపేతం చేయడం పట్ల ఆయన నిబద్ధతను నొక్కి చెబుతుంది".. అంటూ ప్రధాని మోదీ ఎక్స్‌లో రాశారు.

కాగా.. ఈ ఘటన అనంతరం ఇలాంటి దాడులకు భయపడే ప్రసక్తే లేదని జస్టిస్ గవాయ్ స్పష్టం చేశారు. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. దాడి తరువాత కూడా తన విచారణను కొనసాగించారు. కోర్టులో భద్రతా ఏర్పాట్లపై చర్చించారు.

## ట్వీట్‌కు స్పందించిన కేటీఆర్.. విద్యార్థికి సాయం

హనుమకొండ, అక్టోబర్ 6: పేద విద్యార్థిని ఆదుకున్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వరంగల్ జిల్లా పెద్దమ్మగడ్డకు చెందిన ఎంబీబీఎస్ విద్యార్థి గణేష్ ట్వీట్‌కు మాజీ మంత్రి స్పందించారు. గణేష్ చదువుకునే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని స్పష్టం చేస్తూ.. తక్షణ సాయం కింద లక్షా యాభై వేల రూపాలయను విద్యార్థికి పంపించారు కేటీఆర్. ఆ పేద విద్యార్థి కలను నెరవేర్చేందుకు మాజీ మంత్రి తన వంతు సహాయం అందజేశారు. ఇదీ విషయం

పెద్దమ్మగడ్డ గ్రామానికి చెందిన విద్యార్థి గణేష్ సరస్వతీ పుత్రుడు. చిన్నప్పుడే తల్లిదండ్రులను, తోబుట్టువును కోల్పోయిన గణేష్ అమ్మమ్మ ఇంట్లో పెరిగాడు. చిన్నప్పటి నుంచి గణేష్ చదువులో మంచిగా రాణించేవాడు. గణేష్ మొత్తం విద్యాభ్యాసం కూడా ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదవాడు. ఆ క్రమంలో ఎంతో కష్టపడి ఎంబీబీఎస్ ఫ్రీ సీట్ సంపాదించాడు. అయితే ఈరోజు (ఈ నెల 6) వరకు (ట్యూషన్ ఫీజు %ఁ% డిపాజిట్ )1,50,000 రూపాయలు చెల్లించాల్సి ఉంది. ఈ అమౌంట్ చెల్లించకపోతే సీటు కోల్పోయే అవకాశం ఉంది. దీంతో పేదవాడు అయిన గణేష్ అంతమొత్తం చెల్లించలేని పరిస్థితి. గణేష్ గురించి తెలుసుకున్న కొందరు... అతడి పరిస్థితిని వివరిస్తూ కేటీఆర్‌కు ట్వీట్ చేశారు.దీనిపై మాజీ మంత్రి వెంటనే స్పందిస్తూ విద్యార్థిని ఆదుకుని.. అతడి చదువు కొనసాగేలా చేశారు. తక్షణ సహాయం కింద లక్షన్నర రూపాయలను పంపించారు. అంతేకాకుండా గణేష్ చదువు బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ చూసుకుంటుందని హామీ ఇచ్చారు. దీంతో బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్.. స్వయంగా వెళ్లి గణేష్‌కు డబ్బును అందజేశారు. గణేష్‌ను ఇవాళే కరీంనగర్‌లోని ప్రతిమ మెడికల్ కాలేజీలో జాయిన్ చేసి, బాధ్యతలు తీసుకుంటామని ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ వెల్లడించారు. స్వయంగా కేటీఆర్.. తన సమస్యకు స్పందించి వెంటనే సాయం చేయడం పట్ల విద్యార్థి గణేష్ హర్షం వ్యక్తం చేశాడు. కష్టపడి చదవి డాక్టర్ అవుతానని గణేష్ స్పష్టం చేశాడు.

## పదివేల ఆర్థిక స్థాయి అందించిన పత్తెపు రంజిత్ కుమార్

**పోచారం అక్టోబర్ 6 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని గణేష్ ఎంబిబిఎస్ సీటు సాధించిన, ఆర్థిక కష్టాలు ఉన్నాయి అని తెలియడంతో, సత్వరమే పోచారం మున్సిపాలిటీ లో నీ యమనంపేటకు చెందిన పత్యపు రంజిత్ కుమార్ పదివేల ఆర్థిక సాయం గూగుల్ పే ద్వారా పంపడం జరిగింది. రంజిత్ కుమార్ మాట్లాడుతూ పేపర్లో వచ్చిన వార్తలు చూసి తాను తోచినంత ఆర్థిక సాయం చేస్తున్నానని అన్నారు. గణేష్ తల్లిదండ్రులు మాట్లాడుతూ ఆర్థిక సాయం అందజేసిన రంజిత్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఇటీవల మృతి చెందిన అంజమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం చిన్నమడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పరిధుల యాదయ్య సతీమణి అంజమ్మ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. మృతి చెందిన అంజమ్మ ఇంటి దగ్గరికి వెళ్లి ఆమె చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. చిన్నమండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అంజమ్మ ఇటీవల మృతి చెందడం చాలా బాధాకర విషయం అని అన్నారు. వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని తెలిపారు. అదే గ్రామానికి చెందిన మడికొండ లచ్చమ్మ ఇటీవల మృతి చెందడం చాలా బాధాకర విషయం అని అన్నారు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, బిసి సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, గ్రామ అధ్యక్షుడు వంగ దశరథ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోనగిరి యాకస్వామి, పరిధిల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు,

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించాలి

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలి- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







**దేవరుప్పుల, సెప్టెంబర్ 06( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరినీ అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే కార్యకర్తలు నాయకులు కష్టపడ్డారో అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కష్టపడాలని అన్నారు. ప్రజల దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటింటికి తిరిగి ప్రజలకు చెప్పాలని అన్నారు, ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు, బీసీ సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, ఎస్సీ సెల్అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, ధర్మారెడ్డి, పల్లపు రవి, రెడ్డి రాజుల రమేష్, వడపల్లి రవి, బోనగిరి యాక స్వామి, సురేష్ బాబు, కాడబోయిన వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :**పార్టీలో ఎవరికైనా పదవులు అలంకారం కాదని పార్టీ పటిష్టతకు శక్తిమేర కృషి చేయాలని టి పి సి సి ఉపాధ్యక్షుడు %ఁ%జహీరాబాద్ పార్లమెంటు ఇంచార్జ్%ఁ% కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. ఓట్ చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రతి ఇంటి నుంచి దీనిపై సంతకాల సేకరణ చేపట్టాలని పార్టీ ఏఐసీసీ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం రమేష్, బ్లాక్ మరియు డివిజన్ అధ్యక్షులతో పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రోత్సహించేపట్టిన ప్రతి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు కార్యకర్త పైన ఉందన్నారు.వీటిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు.ఓట్ చోర్ కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలని అదేవిధంగా ప్రతి ఇంటి నుంచి సంతకం సేకరణ జరగాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో పాటు రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని సీట్ ఎవరికి వచ్చిన అభ్యర్థి విజయానికి తోడ్పడాలని సూచించారు.కార్యక్రమంలో ఏ



బ్లాక్ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ ,మేకల రమేష్ ,సతీష్ గౌడ్ , మొయిజుద్దీన్ ,కృష్ణ రాజ్ పుత్ ,మల్లికార్జున్ యాదవ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కేంద్రంలోని దాదాసాహెబ్ కానీ చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు, కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రతి పేద వాళ్లకు న్యాయం చేసే పార్టీ అని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో ఎగిరే జెండా కాంగ్రెస్ పార్టీ జెండా అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాళ్లు బతకాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేదవాళ్లకు సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఫ్రీ బస్సు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు, ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాళు కల నెరవేర్చాలని సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో, జిల్లా నాయకులు, మండల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిరోజ్ గూడ కమాన్ ప్రారంభించిన ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు





**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్):** కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్

ఫిరోజ్ గూడలో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ముఖద్వారం (కమాన్) ను సోమవారం ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఘనంగా ప్రారంభించారు.

ఈ కమాన్ నిర్మాణం కోసం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తమ స్వంత నిధుల నుండి రూ.25 లక్షలు ఖర్చు చేశారు.

భక్తుల సౌకర్యార్థం నిర్మాణం పూర్తయిన అనంతరం, ఎమ్మెల్యే స్వయంగా ప్రారంభోత్సవం చేసి ప్రజల సేవలో అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధిని , సాంస్కృతిక వారసత్వాన్నీ కూడా కాపాడటం నా కర్తవ్యం. స్థానికులు,భక్తుల కోరిక మేరకు ఈ కమాన్‌ను నిర్మించడం సంతృప్తిని కలిగించింది అని అన్నారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మా రెడ్డి , కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి , సతీష్ గౌడ్ , ఖాజా , సుధాకర్ రెడ్డి , ఎడ్ల ప్రభాకర్ ,శ్రీనివాస్ ,రామచందర్ , ఎడ్ల సదానంద్ , యాదయ్య , సూర్యనారాయణ , ఎడ్ల అశోక్ , యెర్ర మహేష్ , మల్లారెడ్డి, పాశం కృష్ణ యాదవ్, ఎడ్ల శ్యాం , ఎడ్ల మనోజ్ కుమార్ , స్థానిక భక్తులు, పెద్దలు, పార్టీ నాయకులుపెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నా ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉంటా....




**నమస్తే హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలానికి చెందిన గుజ్జుల మహేష్. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని చల్లా వంశీచందర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచనలు పాటిస్తూ ఎప్పటికప్పుడు ప్రజాసేవే ప్రజల కోసమే పనిచేస్తున్న నాయకుడు. ఎన్నో అవమానాలు నిందలు గత ప్రభుత్వం చేసిన వోసాలను కేసులను తట్టుకుంటూ పార్టీ సిద్ధాంతాలకు లోబడి ముందుకు వెళుతున్నాను. కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజలకు వారధిగా ఉంటూ కష్ట సుఖాలను పంచుకుంటూ ప్రజలకు ఎప్పటికప్పుడు మంచి చేయడానికి ఏకైక పార్టీ అదే కాంగ్రెస్ పార్టీ. ఇదే సిద్ధాంతంతో నేను ముందుకు వెళ్తున్నాను ప్రజలకు అండగా ఉంటూ మండలాభివృద్ధికి రైతులకు యువతకు మహిళలకు నన్ను జడ్పీటిసి గా అవకాశం ఇచ్చి ఆదరిస్తే అందరికీ అండగా ఉంటాను నేను నాలాగా కాకుండా మీ అందరిలో ఒక కుటుంబ సభ్యుడిగా ఉంటూ మీ అందరికీ సేవ చేస్తాను. ప్రస్తుతం జడ్పీటిసి ఎంపిటిసి సర్పంచ్ ఎలక్షన్లో జరగనున్న సందర్భంగా నాకు జడ్పీటిసిగా అవకాశం కల్పించాలంటూ నేను మీ అందరిని కోరడం జరుగుతుంది. మీ అందరూ ఆదరించి అభిమానించి నాకు అవకాశం కల్పించి నన్ను ఆదరిస్తారని మనసారా రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల అభిమానులను నాయకులను అధికారులను రైతులను బడుగు బలహీన వర్గాలను నా తోటి మిత్రులను బంధుమిత్రులను శ్రేయోభిలాషులను ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఈ అవకాశం ఇచ్చిన ఆదరించాలని మనసారా కోరుకుంటున్నాను అంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జుల మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# దుర్గామాత ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ ఉంటాయి


## సోమ భావన గౌడ్ సోషల్ వర్కర్



**నమస్తే హైదరాబాద్ :** ఉప్పల్ నియోజకవర్గం ఓల్డ్ మల్లాపూర్ అరుంధతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రుల దుర్గామాత నిమజ్జన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోమ భావన గౌడ్ మాజిక కార్యకర్త అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దుర్గామాత ఆశీస్సులు మల్లాపూర్ వాసులకు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని. పాడిపంటలతో సుఖసంతోషాలతో అమ్మవారి దీవెనలు అందరికీ ఉండాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో. అరుంధతి యూత్ కమిటీ సభ్యులు. బస్తీ వాసులు మహిళా సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# భారత నౌకదళంలోకి చేరిన మరో యుద్ధనౌక ఆండ్రోత్.. ఈ నౌక స్పెషల్ ఇదే..

**నమస్తే హైదరాబాద్ :** విశాఖపట్నం, అక్టోబర్6: భారత నౌకదళంలోకి మరో యాంటి సబ్ మెరైన్ వార్‌ఫైర్ నౌక ఆండ్రోత్ చేరింది. స్వదేశీ పరిజ్ఞానంతో ఈ నౌకని నిర్మించారు. ఈ నౌక కలకత్తా కు చెందినది. ఆండ్రోత్‌ని చీఫ్ పెందార్కర్ ఘనంగా ప్రారంభించారు. భారత నావికాదళంలో రెండో యాంటి సబ్ మెరైన్ వార్‌ఫైర్ నౌకగా చేరింది ఆండ్రోత్. భారత నావికాదళంలో మొదట యాంటి సబ్ మెరైన్ వార్‌ఫైర్ నౌక ఆర్నాల మూడు నెలల క్రితం చేరింది. ఆండ్రోత్ నౌకను కలకత్తాకి చెందిన గార్డెన్ రీచ్ షిప్ బిల్డింగ్ అండ్ ఇంజనీర్స్ కంపెనీ తయారుచేసింది. లక్షద్వీప్ దీవుల్లో ఒక దీవి పేరు మీద %×చీూ% ఆండ్రోత్‌కి నామకరణం చేశారు. భారత సముద్ర భద్రతని మరింత బలపరిచే కీలక నౌక ఇది. సముద్రతీర ప్రాంతాల్లో సబ్ మెరైన్ ధ్వంసం, కంట్రోల్, కోస్టల్ ప్రొటెక్షన్‌కి ఆండ్రోత్ నౌకని భారత నావికాదళం ఉపయోగించనుంది.



# సేవ్ పవర్ సేవ్ ఉప్పల్ బిజెపి డివిజన్ కమిటీ ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కి వినతి

## ౨ ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణిందర్ ఆధ్వర్యంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ని కలిసిన నేతలు





**ఉప్పల్, అక్టోబర్ 6 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ కార్యాలయం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో డివిజన్ లోని పలు సమస్యల పైన డిప్యూటీ కమిషనర్ గోధుమల రాజు తో చర్చించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫణీంద్ర మాట్లాడుతూ ముఖ్యంగా ఉప్పల్ డివిజన్లోని పలు కాలనీలో అధ్యక్షులు, విద్యుత్ వినియోగదారులు కంప్లైంట్ ఇస్తున్నారని అంటూ పట్ట పగలు కూడా విద్యుత్ దీపాలు వెలుగుతూ దుర్వినియోగం జరుగుతుందన్నారు. సమస్య మా దృష్టికి వచ్చిన వెంటనే మేము కూడా పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా సంబంధిత అధికారులతోటి లైన్ మెన్ ల తోటి మాట్లాడితే వారు చెప్పిన విషయమైందంటే ఆటోమేటిక్ కట్ ఆఫ్ మిషన్స్ పాడైపోయాయని అన్నారు. గత 20 రోజుల నుంచి మేము డి. ఈ.కి చెప్తూనే ఉన్నా కానీ ఇప్పటిదాకా రాలేదని అన్నారు. దాదాపు 150 నుంచి 200 స్తంభాల వరకు ఈ మిషన్స్ పాడైపోయాయని అన్నారు, ఈ విద్యుత్ పరంగా దుర్వినియోగం జరుగుతుందని వెంటనే దీనిపైన చర్య తీసుకొని తక్షణమే సమస్యను పరిష్కరించాలని కమిషనర్ ని కోరడం జరిగిందన్నారు డిప్యూటీ కమిషనర్ రాజుగారు వెంటనే స్పందించి సంబంధిత జిహెచ్ఎంసి విద్యుత్ అధికారులు డి ఈ రవీంద్ర గౌడ్ తో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి, తీగ విఠల్ రావు ముదిరాజ్ , నామ శ్రవణ్ , బిజెపి సీనియర్ నాయకులు చోలేటి బ్రహ్మాచారి మామిళ్ళ బాలరాజు, మద్దెల పద్మ, కృష్ణవేణి, వెంకట్ సాయి ముదిరాజ్, జయరాం, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్-నారపల్లి ఫ్లై ఓవర్ పనులు త్వరగా పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల్ చౌరస్తాలో నిరాహార దీక్ష

- 18 నెలలు అని ఏడేండ్లు అయినా పూర్తి కాలేదు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి






**ఉప్పల్, సెప్టెంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్-నారపల్లి ఫ్లై ఓవర్ పనులను త్వరగా పూర్తి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులను సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డు దగ్గర సోమవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ 18 నెలల్లో ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేస్తాం అని చెప్పి ఏడేండ్లు గడిచినా 50 శాతం మాత్రమే పనులు పూర్తి అయ్యాయి అన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, 8 మంది బిజెపి ఎంపీలు, మల్కాజిగిరి మాజీ ఎంపీ, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి లాంటి హేమ హేమీలు ఉన్నా పనులు ఎందుకు ముందుకు సాగడం లేదని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే పనుల్లో జాప్యం జరుగుతోంది అన్నారు. ఉప్పల్ నుంచి ఘట్ కేసర్, వరంగల్ వైపు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు అని, రోడ్డు గుంతల మయంగా మారడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలి అన్నారు. లేదంటే పోరాటం ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. ఈ విషయంపై సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ నుంచి ముఖ్యమంత్రి, ఆర్ అండ్ బి మంత్రి కి లేఖ రాస్తాం అన్నారు. ప్రభుత్వాల చేతగాని తనం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. నత్త నడకన జరుగుతున్న పనులను యుద్ధ ప్రాతి పదికన పూర్తి చేయాలి అన్నారు. సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ ఉప్పల్-నారపల్లి పనులపై రకరకాల ప్రకటనలు వస్తున్నాయి తప్పితే పనులు ముందుకు సాగడం లేదు అన్నారు. దసరా వరకు పూర్తి చేస్తాం అన్న మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఇప్పుడు 2026 దసరా వరకు పూర్తి చేస్తాం అని చెబుతున్నారు అని, అప్పటి లోపైన పూర్తి అవుతుందా అని ప్రశ్నించారు. ప్రజలు నరక యాతన అనుభవిస్తున్నారు అని, స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ స్పందించి కేంద్రపై ఒత్తిడి తీసుకు రావాలి అని కోరారు. ఇక్కడ గతంలో ఎంపీగా పని చేసిన రేవంత్ రెడ్డికి ఇక్కడి ఇబ్బందులు తెలుసు అని కాస్త చొరవ తీసుకోవాలి అన్నారు. గతంలో తమ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర, సంతకాల సేకరణ సైతం చేపట్టినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల గోస పట్టదా అని ప్రశ్నించారు.

మద్దతు తెలిపిన పలువురు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షకు బీఆర్ ఎస్, సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పీర్జదిగుడా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నగరంలో 36 ఫ్లై ఓవర్లు నిర్మించాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రియల్ ఎస్టేట్ పడి పోయింది అన్నారు. ఉప్పల్ నుంచి పీర్జదిగుడా వెళ్ళడానికి 40 నిమిషాల సమయం పడుతుంది అన్నారు. నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా పనులు పూర్తి చేయాలి అన్నారు. ఈ విషయం పై గత సీఎం కేసీఆర్ ను సైతం కలిసి విన్నవించినట్టు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండేండ్లు కావస్తున్నా ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులపై ఆసక్తి చూపకపోవడం సరికాదు అన్నారు. సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి సత్య ప్రసాద్ మాట్లాడుతూ పనులను వెంటనే పూర్తి చేయాలి అన్నారు.. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్.. సీపీఐ (ఎం) మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.చంద్రశేఖర్, కోమటి రవి, ఎం.వినోద, రాజశేఖర్, ఎం.శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు సబితా, రాథోడ్ సంతోష్ శంకర్, లక్మన్, ఉప్పల్ మండల కార్యదర్శి వెంకన్న, మేడిపల్లి మండల నాయకులు సృజన కర్ర జంగయ్య, ఉప్పల్ సిపిఎం నాయకులు ఎండి. గౌస్, అశోక్ రెడ్డి, స్వామి, ఊర్మిళ, సామల నాగరాజు, జీ. భీష్మ చారి, ఉపేందర్ రాజు, వెంకటేష్, పట్టాభి రామయ్య, మురళీమోహన్, జంగయ్య, యాదగిరి, రమేష్ టిఆర్ఎస్ నాయకులు లేత ఆకుల రఘుపతి రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం : నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్‌ఎస్పీ నోముల వెంకటేశ్వర్లు....



**నమస్తే హైదరాబాద్ :** మహిళల రక్షణకు పెద్దపీట, ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తాం.మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి స్కూల్ లలో కాలేజీలలో మరియు గ్రామాలకు వెళ్లి మహిళలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి అవగాహన కల్పిస్తున్న నాగర్ కర్నూల్ జిల్లా షీటీమ్ బృందాలు.బాలికలు/మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లే.ర్యాగింగ్, ఇవిటిజింగ్, ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712657676 కాల్ చేయాలి.నాగర్ కర్నూల్ జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా కల్పిస్తున్నారు జిల్లాలోని హాట్స్పాట్ ప్రదేశాల వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘ.మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా షి టీమ్ పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా అడిషనల్ ఎస్పీ నోముల వెంకటేశ్వర్లు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా 18 అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిదంగా ఎవరితోనైనా ఇబ్బందులకు గురైనట్లు భావిస్తే షి టీమ్ సంప్రదించాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712657676 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు..జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ సెప్టెంబర్ మాసంలో అందిన 08 పిర్యాదులలో ఎఫ్ఐఆర్ = 01, పెట్టీ కేసులు=01, మరియు 06 మంది వ్యక్తులకీ వారి కుటుంబ సభ్యుల ముందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

# ఉప్పల్-నారపల్లి ఫ్లై ఓవర్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల్ చౌరస్తాలో నిరాహార దీక్ష**
**ఏడేండ్లు అయినా పూర్తి కాని ఎలివేటెడ్ కారిడార్ పనులు**
**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడాలి**
**పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి**







**ఉప్పల్, సెప్టెంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్-నారపల్లి ఫ్లై ఓవర్ పనులను త్వరగా పూర్తి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులను సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డు దగ్గర సోమవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ 18 నెలల్లో ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేస్తాం అని చెప్పి ఏడేండ్లు గడిచినా 50 శాతం మాత్రమే పనులు పూర్తి అయ్యాయి అన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, 8 మంది బిజెపి ఎంపీలు, మల్కాజిగిరి మాజీ ఎంపీ, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి లాంటి హేమ హేమీలు ఉన్నా పనులు ఎందుకు ముందుకు సాగడం లేదని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే పనుల్లో జాప్యం జరుగుతోంది అన్నారు. ఉప్పల్ నుంచి ఘట్ కేసర్, వరంగల్ వైపు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు అని, రోడ్డు గుంతల మయంగా మారడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలి అన్నారు. లేదంటే పోరాటం ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. ఈ విషయంపై సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ నుంచి ముఖ్యమంత్రి, ఆర్ అండ్ బి మంత్రి కి లేఖ రాస్తాం అన్నారు. ప్రభుత్వాల చేతగాని తనం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. నత్త నడకన జరుగుతున్న పనులను యుద్ధ ప్రాతి పదికన పూర్తి చేయాలి అన్నారు. సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ ఉప్పల్-నారపల్లి పనులపై రకరకాల ప్రకటనలు వస్తున్నాయి తప్పితే పనులు ముందుకు సాగడం లేదు అన్నారు. దసరా వరకు పూర్తి చేస్తాం అన్న మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఇప్పుడు 2026 దసరా వరకు పూర్తి చేస్తాం అని చెబుతున్నారు అని, అప్పటి లోపైన పూర్తి అవుతుందా అని ప్రశ్నించారు. ప్రజలు నరక యాతన అనుభవిస్తున్నారు అని, స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ స్పందించి కేంద్రపై ఒత్తిడి తీసుకు రావాలి అని కోరారు. ఇక్కడ గతంలో ఎంపీగా పని చేసిన రేవంత్ రెడ్డికి ఇక్కడి ఇబ్బందులు తెలుసు అని కాస్త చొరవ తీసుకోవాలి అన్నారు. గతంలో తమ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర, సంతకాల సేకరణ సైతం చేపట్టినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల గోస పట్టదా అని ప్రశ్నించారు.

మద్దతు తెలిపిన పలువురు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షకు బీఆర్ ఎస్, సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పీర్జదిగుడా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నగరంలో 36 ఫ్లై ఓవర్లు నిర్మించాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రియల్ ఎస్టేట్ పడి పోయింది అన్నారు. ఉప్పల్ నుంచి పీర్జదిగుడా వెళ్ళడానికి 40 నిమిషాల సమయం పడుతుంది అన్నారు. నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా పనులు పూర్తి చేయాలి అన్నారు. ఈ విషయం పై గత సీఎం కేసీఆర్ ను సైతం కలిసి విన్నవించినట్టు తెలిపారూ.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభు, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి. సత్యం, కోమటి రవి, చంద్రశేఖర్, ఎన్. సుజన, కర్రే జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం గురించి జిల్లా పోలీస్ ఆఫీసర్ కి అవగాహన కల్పించిన.... తెలంగాన హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆఫీస్ నందు జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ అందరికి సమాచార హక్కు చట్టం గురించి తెలంగాణ హైయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి అవగాహన సదస్సు కల్పించడం జరిగింది ఈ సదస్సులో సమాచార హక్కు చట్టం ని ఎలా వాడుకోవాలి మన దగ్గరికి వచ్చిన ఆర్టిఐ పిటిషన్ కి ఎలా రిప్లై ఇవ్వాలి అనే దానిమీద జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్ అందరికీ సంపూర్ణ అవగాహన కల్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న డిఎస్పీలు సిఐలు మరియు ఎస్ఐలు అందరూ పాల్గొనడం జరిగింది..

# దసరా సెలవులు ముగిసిన నేపథ్యంలో బాలానగర్ హైవేలో ట్రాఫిక్ నియంత్రణకు సూచనలు...

## జిల్లా ఎస్పీ జానకి ఐపీఎస్



**నమస్తే హైదరాబాద్ :** దసరా పండుగ సెలవులు ముగియడంతో జిల్లా నుండి హైదరాబాద్ దిశగా ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగింది. ఈ నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని బాలానగర్ టౌన్‌లో, హైవే 44 పై జరుగుతున్న ఫ్లైఓవర్ పనుల కారణంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ స్వయంగా ట్రాఫిక్ పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ జానకి సంబంధిత అధికారులకు రద్దీ సమయాల్లో వాహనాల కదలిక సజావుగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండే విధంగా ట్రాఫిక్ డైవర్షన్‌లు, పహారా ఏర్పాట్లు సమర్థంగా అమలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బాలానగర్ ఎస్ఐ లెనిన్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గాడిన పడుతున్న విశాఖ స్టీల్ ప్లాంట్.. బలోపేతానికి కట్టుబడి ఉన్నామన్న సీఎం



**నమస్తే హైదరాబాద్ :** విశాఖ ఉక్కు కర్మాగారం పటిష్టతకు, పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఏడాది కాలంలో కేంద్ర సాయం, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్లాంట్ ఉత్పత్తిలో గణనీయమైన పురోగతి వచ్చిందని%% ఇది ఆహ్వానించదగిన పరిణామంగా సీఎం అన్నారు. ప్లాంట్‌ని నష్టాల నుంచి బయటపడేయడానికి, బలోపేతం చేయడానికి యాజమాన్యం, కార్మికులు, ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాల్సి ఉందన్నారు. గత ఏడాది కాలంలో తీసుకున్న చర్యలు, సమిష్టి నిర్ణయాలు, సమన్వయం కారణంగా ప్లాంట్ మంచి ఫలితాలు సాధిస్తోందని సీఎం అభిప్రాయ పడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్ బలోపేతం చేయడంతో పాటు గరిష్ట ఉత్పత్తి స్థాయికి తీసుకువెళ్లే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, స్టీల్ ప్లాంట్ ఉన్నతాధికారులతో సోమవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది కాలంలో తీసుకున్న చర్యలను, వచ్చిన ఫలితాలను సమీక్షించారు.స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు సమిష్టి కృషి

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం చంద్రబాబు చొరవ తీసుకుని ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్రం నుంచి ఆర్థిక సాయం తెచ్చారు. కూటమి ప్రభుత్వ ప్రయత్నాలతో నాడు కేంద్రం ప్లాంట్ పరిరక్షణ కోసం రూ.11,440 కోట్ల సాయం అందించింది. ఇందులో మెజారిటీ మొత్తం ఇప్పటికే విడుదల కావడంతో ఆ నిధుల్ని వినియోగించి ప్లాంట్‌ను గాడిన పెట్టే పనులు చేపట్టడం జరిగింది. ఏడాది కాలంలో అటు కేంద్ర సాయం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో అందిస్తున్న సహకారంతో ఉత్పత్తి సామర్థ్య గణనీయంగా పెరిగింది. గత ఏడాది సెప్టెంబర్‌లో ప్లాంట్ సామర్థ్యంలో 25 శాతం మాత్రమే ఉత్పత్తి జరగ్గా.. ఈ సెప్టెంబర్‌లో అది 79 శాతానికి చేరింది. ఇది మంచి పరిణామం అని దీన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని సీఎం చంద్రబాబు స్టీల్ ప్లాంట్ అధికారులకు సూచించారు. మూడవ త్రైమాసికం ముగిసేలోగా 92.5 శాతం ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకోవాలని సీఎం సూచించారు. దీని కోసం అంతా ఐక్యంగా పనిచేయాలని అన్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు, తిరిగి పూర్వవైభవం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని సీఎం తెలిపారు. ప్లాంట్ పనితీరు, పురోగతిపై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష చేస్తామని సీఎం స్టీల్ ప్లాంట్ అధికారులకు తెలిపారు. అలాగే ప్రతినెలా సిఎస్ స్థాయిలో ప్లాంట్ పై రివ్యూ చేయాలని ప్లాంట్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌తో పాటు ఆర్ఐఎన్ఎల్ సీఎండి అజిత్ కుమార్ సక్సేనా, మినిస్ట్రీ ఆఫ్ స్టీల్ జాయింట్ సెక్రటరీ అబిజిత్ నరేంద్ర, డైరెక్టర్ జివిఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కోర్టు తీర్పు కీలకం



వనపర్తి రూరల్, అక్టోబరు 6 స్థానిక సం స్థల ఎన్నికల్లో కోర్టు తీర్పు కీలకం కానుందని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి మండ లంలోని రాజపేట శివారులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అలవికాని హామీలు ఇచ్చి ప్రజలను రేవంత్‌రెడ్డి మోసం చేశారని ఆరోపించారు. బీసీలను గందరగోళ పరిస్థితులకు గురి చేయడం పట్ల బీసీ నాయకులు స్పందించకుండా ఉండడం మంచిది కాదని అన్నారు. తొమ్మిదేళ్లలో పాన్‌గల్ జనరల్ స్థానాలలో ఎస్టీ బిడ్డను, వనపర్తి మునిసిపాలిటీలో బీసీ బిడ్డను అందలం ఎక్కించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకి దక్కిందని అన్నారు. నియోజకవర్గంలో మెజార్టీ సీట్లు గెలుస్తామని నిరంజన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాను ప్రకాష్ రావు, విజయ్‌కుమార్, మతీన్, రఘువర్ధన్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి.. పనుల ప్రగతిపై కేంద్రం సంతృప్తి



**నమస్తే హైదరాబాద్ :** పడకేసిన పోలవరం పనులను పట్టాలెక్కించి, పరుగులు తీయిస్తున్న చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వ పనితీరు పట్ల కేంద్రం పూర్తి సంతృప్తిని వ్యక్తం చేసినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రి పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన పోలవరం పనుల సమీక్షా సమావేశం వివరాలను మంత్రి వివరించారు. 2019-24 మధ్య జగన్ ఐదేళ్ల పాలనలో పోలవరానికి జరిగిన నష్టాన్ని, విధ్వంసాన్ని, 2024 లో కూటమి ప్రభుత్వ అధికారం లోకి వచ్చిన తర్వాత పరిస్థితులను చక్కదిద్ది.. పనులను పరుగులు పెట్టిస్తున్న నేటి స్థితి వరకు సమీక్షలో చర్చించామన్నారు. లక్ష్యాన్ని నిర్ణయించుకుని 2027 డిసెంబర్ కల్లా.. వీలైతే పుష్కరాలకు ముందు అంటే అదే ఏడాది జూన్‌లోనే పోలవరం పూర్తి చేసి ప్రధాని మోడీ చేతుల మీదుగా జాతికి అంకితం చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని పాటిల్ స్వాగతించారు. సంతృప్తిని వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్‌కి జీవనాడి, జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం నిర్దేశిత గడువులో పూర్తి చేయడానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని కేంద్ర జల శక్తి మంత్రి పాటిల్ హామీ ఇచ్చినట్లు రామానాయుడు స్పష్టం చేశారు. ఇందుకు ఆయనకు, ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ డబుల్ ఇంజన్ సర్కార్ ఉండటం వల్ల పోలవరం పూర్తి కావడం, పోలవరం నీటితో రాష్ట్రం సస్యశ్యామలం కావడం ఖాయమన్నారు. 2019లో తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 లోనే పోలవరం పూర్తయ్యేదని మంత్రి రామానాయుడు చెప్పారు. 72శాతం పూర్తయిన పోలవరం ప్రాజెక్టుని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల, రివర్స్ పాలనతో నీరుగార్చడం వల్ల ప్రాజెక్టుకు అపార నష్టం జరిగిందని మంత్రి ఆవేదన చెందారు. ప్రాజెక్ట్‌కు జరిగిన నష్టంతో పాటు ఐదేళ్లలో రాష్ట్రంలోని అన్నదాతలకు రావలసిన 50 వేల కోట్ల ఆదాయం నష్టపోయినట్లు మంత్రి అంచనా వేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే 23.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు స్థిరీకరణ జరుగుతుందన్నారు. 28.5 లక్షలు మందికి తాగునీరు అందుతుందన్నారు. 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. పోలవరంతో రాష్ట్రం దశ దిశ మారిపోవడం ఖాయమన్నారు. ఈ ఆశయంతోనే సీఎం చంద్రబాబు నాయుడు స్వయం పర్యవేక్షణలో ప్రతి 15 రోజులకు సమీక్ష చేస్తూ పనులను పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. అందులో భాగంగా అత్యంత కీలకమైన డయాఫ్రమ్ వాల్ 1398 మీటర్లకు గాను ఇప్పటికి 686 మీటర్లు అంటే 56శాతం పూర్తయినట్లు చెప్పారు. ప్రస్తుత వర్షాకాలంలో రోజుకి 5 లక్షలు పైగా క్యూసెక్కులు వరద నీరు ప్రవహిస్తున్నా పనులు ఆపలేదన్నారు. అదే జగన్ ఐదేళ్ల హయాంలో ఎగువ, దిగువ కాపర్ డ్యాముల మధ్య వరద నీరు రిజర్వాయర్‌ను తలపించేదన్నారు. ఇలా జరగకుండా బట్రస్ డ్యామ్ నిర్మించి సిపేజీని అరికట్టామన్నారు. పోలవరం ప్రాజెక్టుకి నాటి జగన్ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని, దశల వారి జరిగిన విధ్వంసాన్ని మంత్రి కళ్ళకు కట్టినట్లు వివరించారు. వారి బాధ్యతా రాహిత్యాన్ని ఎండగట్టారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం 2014-19 మధ్యకాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు పెట్టిన 3750 కోట్లు, జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రియంబర్స్మెంట్ గా వస్తే ఆ నిధులను దారి మళ్లించేసినట్లు రామానాయుడు వివరించారు.

ప్రాజెక్టుకి నిధుల సమస్య లేదు

# ఖనిలో న్యాయవాదిపై దాడి



**నమస్తే హైదరాబాద్ :** కోల్‌సిటీ, అక్టోబరు 6 గోదావరిఖని కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ఆదివారం రాత్రి న్యాయవాది గూళ్ల రమేష్‌పై ఇద్దరు వ్యక్తులు దాడి చేసి గాయపర్చినట్టు వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. చాంద్‌పాషా, దయాకర్ అనే ఇద్దరు వ్యక్తులు కేసు గురించి మాట్లాడేది ఉందని చెప్పి న్యాయవాది గూళ్ల రమేష్‌ను పిలిచారని, మాట మాట పెరిగి రమేష్ తలపై బీరు సీసాతో దాడి చేయడంతో రమేష్ తలకు తీవ్ర గాయమైనట్టు చెప్పారు. అతడిని గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించినట్టు, రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మోహిన్ అలియాస్ చాంద్‌పాషా, దయాకర్‌లపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్టు ఆయన చెప్పారు. న్యాయవాదుల నిరసన

మార్కండేయకాలనీ, : గోదావరిఖనికి చెందిన న్యాయవాది గూళ్ల రమేష్‌పై దాడి చేయడాన్ని నిరసిస్తూ సోమవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. గాంధీనగర్‌లోని కోర్టు నుంచి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్ మాట్లాడుతూ రోజు రోజుకు న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులపై దాడి చేయడం సరైంది కాదన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ నాయకులు ముచ్చకుర్తి కుమార్, దేశెట్టి అంజయ్య, ప్రదీప్‌కుమార్, బల్మూరి అమరేందర్‌రావు, మేడ చక్రపాణి, శైలజ, రంగు శ్రీనివాస్, సుజాత, రేష్మా, వెంకటేష్, వేల్పుల అరుణ్ కుమార్, ప్రకాష్, శ్రీనివాస్, తిలక్ పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్ పట్టణ బంద్ ప్రశాంతం**

**నమస్తే హైదరాబాద్ :** ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 6: జిల్లా కేంద్రంలో గత శుక్రవారం శారద, దుర్గదేవిల శోభాయాత్రలో పోలీసులతీరును నిరసిస్తూ హిందూ సంఘాల సభ్యులు సోమవారం ఇచ్చిన పట్టణ బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచే పట్టణంలోని వ్యాపార, వాణిజ్య సముదాయాలు మూసివేసి స్వచ్ఛందంగా బంద్ పాటించారు. బంద్‌తో దుకాణాలన్నీ మూసి ఉండడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. శోభాయాత్రలో మహిళ లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎస్సైపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హిందూ ఉత్సవ సమితి సభ్యులు ఎస్పీ కాంతిలాల్ పాటిల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ప్రజలకు చేదోడువాదోడుగా ఉండాల్సిన పోలీసులే ఇబ్బందులకు కారణ మవుతున్నారని విమర్శించారు. పట్టణంలో ఇటీవల జరిగిన వినాయక, దుర్గా నవరా త్రులను సంప్రదాయ బద్ధంగా జరుపుకోని వ్వకపోవడం బాధాకరమన్నారు. మహిళల పట్ల అమానుషంగా ప్రవర్తించిన ఎస్సై ఉదయ్ కిరణ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భక్తులపై అక్రమ కేసులు బనా యించడం శోచనీయమన్నారు. గతంలో ఎప్పుడు ఇలాంటి పరిస్థి తులు నెలకొనలేదని అందరు ఐక మత్యంతో పండుగలు సంప్రదా య బద్ధంగా జరుపుకుంటు వస్తు న్నారన్నారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించ డం సరి కాదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరా వృతంకాకుండా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భక్తులపై నమోదు చేసిన కేసులను ఎత్తివేసి, నిర్వాహకులకు సం బంధించిన డీజేలను ఇవ్వాలని కోరారు. సభ్యులు బాలేశ్వర్‌గౌడ్, గాదవేణి మల్లేష్, చిలువేరి వెంకన్న, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



# మా బడి మాకు కావాలి



**నమస్తే హైదరాబాద్ :** సిర్పూర్(టి), అక్టోబరు 6 కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని గురుకులం ఎదుట కాగజ్‌నగర్-సిర్పూర్(టి) ప్రధాన రహదారిపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రాస్తారోకో చేపట్టారు. సిర్పూర్(టి) మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశా ల భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవ డంతో గత ఆగస్టు నెలలో రాష్ట్ర సాంఘిక సంక్షేమాధికారి, కలెక్టర్ 540 మంది విద్యార్థు లను ఉమ్మడి జిల్లాలోని వివిధ గురుకులాల్లో సర్దుబాటు చేశారు. రెండు నెలలుగా చదువు కుంటున్న విద్యార్థులు అక్కడి విద్యాభ్యాసం, భోజన వసతి, ఇతర వసతులు సరిగ్గా లేవని విద్యార్థులు తల్లిదండ్రుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సోమవా రం సిర్పూర్ (టి) మండల కేం ద్రంలోని గురుకులం ఎదుట కాగజ్‌నగర్-సిర్పూర్(టి) ప్రధాన రహదారిపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రాస్తారోకో చేపట్టా రు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇక్కడే తాత్కాలికంగా వసతులు కల్పించి తమ పిల్లలను చదువులు చెప్పాలని డిమాం డ్ చేశారు. ఇతర ప్రాంతాలకు తమ పిల్లలను పంపించడంతో విద్యాభ్యాసం నాశనమవుతుందని ఉన్నతాధికారులు వచ్చే వరకు తాము ఆందోళన విరమించబోమని పట్టుబడ్డారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ రహీము ద్దీన్ చేరుకుని కలెక్టర్ వెంకటేష్ దోత్రే, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాలకు సమాచారం అందించా రు. అయినా అధికారులు రావాలని విద్యార్థు లు, వారి తల్లిదండ్రులు పట్టుబట్టారు. దీంతో పోలీసులు బలవంతంగా విద్యార్థుల తల్లిదం డ్రులను పోలీసుస్టేషన్‌కు తరలించారు. తిరిగి విద్యార్థులు రోడ్డుపై పడుకోవడంతో తహసీల్దార్ విద్యార్థులకు నచ్చచెప్పారు. తహసీల్దార్ మాట్లాడుతూ కలెక్టర్, సబ్ కలెక్టర్ కాగజ్‌నగర్ పట్టణంలో ఓ ప్రైవేటు పాఠశాల భవనంతో పాటు కౌటాల మండ లం విజయనగరంలోని సాంఘిక పాఠశాలలో విద్యార్థులను తిరిగి సర్దుబాటు చేస్తామ ని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమ ణిగింది. విషయం తెలుసుకున్న బీఆర్ ఎస్ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రు లకు మద్దతు తెలిపి ప్రభుత్వానికి వ్యతి రేకంగా నినాదాలు చేశారు. పోలీసు లు వారిని అక్కడినుంచి పంపించి వేశా రు. ఎస్సైలు సురేష్, సందీప్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కుమరం భీం వర్ధంతికి ఏర్పాట్లు పూర్తి

**నమస్తే హైదరాబాద్ :** కెరమెరి, అక్టోబరు 6 కెరమెరి మండలం జోడేఘాట్‌లో మంగళవారం నిర్వహించనున్న కుమరం భీం వర్ధంతి ఏర్పాట్లు పూర్తి అ య్యాయి. ఏర్పాట్లను ఏఎస్పీ చిత్తరంజన్ పరిశీలించారు. వర్ధంతి సభకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి భారీగా గిరిజనులు తరలి రానున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా ఐటీడీఏ, ఇతర శాఖల అధికారులు ఏర్పాట్లు చేపడుతున్నా రు. వర్ధంతి సభకు పలువురు మంత్రులు హాజరవుతారని అధికారులు తెలిపారు.

శానిటేషన్ పనుల పరిశీలన..

శానిటేషన్ పనులను డీఎల్‌పీవో ఉమర్ హుస్సేన్ సోమవారం పరిశీలిం చారు. హట్టి బేస్ క్యాంపు నుంచి జోడేఘాట్ వరకు పనులు చేపడుతు న్నారు. వర్షాల కారణంగా రోడ్డు కోతకు గురికావడంతో ఆయా ప్రదేశాల్లో బారికేడ్లను ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్డీవో లోకేశ్వర్‌రావు, అడిషనల్ డీఎం హెచ్‌వో మనోహర్, ఎంపీడీవో అంజద్ పాషా ఏర్పాట్లను పరిశీలించారు.

భీం వర్ధంతికి పటిష్ట బందోబస్తు

– ఏఎస్పీ చిత్తరంజన్

కెరమెరి, అక్టోబరు 6 : కుమరం భీం వర్ధంతి సందర్భంగా కెరమెరి మండలం జోడేఘాట్ ప్రాంతంలో పటిష్ట భద్రత చర్యలు తీసుకు న్నామని ఏఎస్పీ చిత్తరంజన్ తెలిపారు. సోమవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మంగళవారం జరగనున్న కార్యక్రమానికి మొత్తం 462 మంది పోలీసు అధికారులను, సిబ్బందిని నియమించామని, ఇద్దరు డీఎస్పీలు, ఎని మిది మంది సీఐలు, 25 మంది ఎస్సైలు, 51 ఏఎస్సైలు, 136 మంది కానిస్టేబు ళ్లు, 56 మంది మహిళా కానిస్టేబుళ్లు, 79 మంది హోంగార్డులతో బందోబస్తు చేయనున్నట్టు తెలిపారు. ప్రముఖ ప్రదేశాలు, వేదిక, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణ, వసతి సదుపాయాల వద్ద ప్రత్యేక పహారా బృందాలు, ట్రాఫిక్ నియంత్రణ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట డీఎస్పీ వాహిదుద్దీన్, సీఐ సత్యనారాయణ, ఎస్సైలు మధుకర్ పాల్గొన్నారు.



# నల్లబారిన పత్తి నేలవాలిన వరి



**నమస్తే హైదరాబాద్ :** మంథనిరూరల్, అక్టోబరు 6 వాతావరణ మార్పులతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సీజన్ ప్రారంభంలో వర్షాభావ పరిస్థితుల వల్ల కొన్ని చోట్ల మొక్కలు ఎండిపోయాయి. మహరాష్ట్రలో వర్షాల కారణంగా గోదావరి నదిలో వరదలు రావడంతో గోదావరి పరివాహక ప్రాంతాలలో వరదలతో పంటలు నీట మునిగి పత్తి చేనులో నీరు నిలిచి కుళ్లిపోయాయి. సీజన్ చివరలో పంట చేతికి వచ్చే సమయంలో ఇప్పుడు వర్షాల కారణంగా పత్తి పంట ఎర్రబడి కాయలు నల్ల బడుతున్నాయి. దీంతో రైతులు అందోళన చెందుతున్నారు. మంథని మండలంలో సుమారుగా పది వేల ఎకరాలలో రైతులు పత్తి పంటను సాగు చేస్తున్నారు. అయితే ఇప్పటికే గోదావరి నదిలో వరదల కారణంగా విలోచవరం, పోతారం గ్రామాలలో పత్తి పంటకు భారీ నష్టం వాటిల్లింది. మరో పది రోజులలో పత్తి పంట చేతికి వచ్చే సమయలో వర్షాల కారణంగా ఉప్పట్ల, పోతారం, విలోచవరం, నాగారం, మల్లేపల్లి, మంథని ప్రాంతాలలో పత్తి పంట దెబ్బతిన్నది. పత్తి మొక్క కింది భాగంలో ఆకులు ఎండిపోవడం, ఎర్రబారడం, ఆకులపై మచ్చలు ఏర్పడడం, కాయలు నల్ల బారడం వంటి లక్షణాలతో పత్తి పంటకు నష్టం జరుగుతుంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఎకరానికి రూ.25 నుంచి 30 వేల వరకు పెట్టుబడి పెట్టామని, కొద్ది రోజుల్లో పంట చేతికి వచ్చే సమయంలో పూర్తిగా దెబ్బతినడంతో ఆందోళన కల్గిస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులు పెట్టుబడితో పాటు అదనంగా ఎకరాలకు రూ. 18 నుంచి 25 వరకు పెట్టుబడి పెట్టాల్సి వచ్చిందని, తమకు ఎకరానికి రూ. 70 వేల వరకు ఖర్చు అవుతుందని రైతులు తెలిపారు. కాయ నల్లబడటంతో పంటను కొనుగోలు చేయరని, అధికారులు సర్వే చేసి నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. ఒక వైపు వరదలు మరో వైపు వర్షాల కారణంగా ఈ సీజన్‌లో పత్తి రైతులకు ఆర్థిక నష్టాలు వాటిల్లుతున్నాయి.రెండు ఎకరాల్లో పత్తి కాయలు నల్లబడ్డాయి..

లక్కాకుల కిష్టయ్య, విలోచవరం.

నాకు ఉన్న 3 ఎకరాలతోపాటు మరో 3 ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి పంటను సాగు చేస్తున్నా. కౌలుకు తీసుకున్న 2 ఎకరాల్లో పత్తి పంట పూర్తిగా ఎర్రబడి కాయలు నల్లగా మారాయి. దీంతో రెండు ఎకరాల్లో పత్తిని ఎవరు కొనుగోలు చేయరు. కౌలుతో కలుపుకొని ఎకరానికి రూ. 60-70 వేలు పెట్టబడి పెట్టాను. పూర్తిగా రెండు ఎకరాల్లో పంట నష్ట జరిగింది.

భారీ వర్షానికి దెబ్బతిన్న వరి పంట

ఎలిగేడు, అక్టోబరు6 మండలంలో ఆదివారం కురిసిన భారీ వర్షానికి చేతికంది వచ్చే దశలో ఉన్న వరి పొలాలు నేలమట్టం కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉ న్నారు. సుమారు రెండు గంటలపాటు ఏకధాటిగా భారీ వర్షం కురిసింది. ఉరుములు, తీవ్రమైన గాలులతో వరి పైరు నేలవాలాయి. పొట్ట దశ, పాలు పట్టేదశ, మరికొన్ని గొలకదశలో ఉన్న పొలాలు చేతికి వస్తాయనే ఆనందంలో ఉన్న రైతుల ఆశలు నిరాశలయ్యాయి. వ్యవసాయ అధికారులు రైతుల పొలాలను పరిశీలిస్తున్నారు. తమకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. అధికారులు మాత్రం ఇది నష్టం కాదని, దాట వేస్తున్నారని పలు గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో మండల వ్యాప్తంగా 13,300 ఎకరాలలో వరి పంటను సాగు చేశారు. మరి కొద్ది రోజుల్లో వరి పంట అందుతుందన్న ఆశతో ఉన్న అన్నదాతకు ఈ వర్షాలు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. ప్రభుత్వం నష్టపోయిన పొలాలను గుర్తించి పరిహారం అందించాలని రైతులు వేడుకుంటున్నారు. లలితపల్లి, సుల్తాన్‌పూర్, ధూళికట్ట తదితర గ్రామాల్లో దెబ్బతిన్న వరి పొలాలను ఏఓ ఉమాపతి రైతులతో కలిసి పరిశీలించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తున్నాం



**నమస్తే హైదరాబాద్ :** దండేపల్లి అక్టోబరు 6 స్థానిక సంస్థల ఎన్నికల నోటి ఫికేషన్ నేపథ్యంలో వందుర్‌గూడ, వెంకటాపూర్ పంచాయతీలకు వేరు వే రుగా నోటిఫికేషన్ వెలువరించటాన్ని వ్యతిరేకిస్తూ వందూర్‌గూడ గిరిజ నులు ఆదివారం రాత్రి సమావేశమై స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరి స్తున్నట్లు తీర్మానం చేశారు. వందూర్‌గూడ గ్రామ పటేల్ దౌలత్‌రావు మొ కాసి మాట్లాడుతూ గతంలో దండేపల్లి మండలం వెంకటాపూర్ పంచా యతీలో వందుర్‌గూడ కొనసాగింది. 2018లో అధికారుల తప్పుడు నివేదికతో వందూర్‌గూడను వెంకటాపూర్ జీపీ నుంచి వేరు చేసి కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. వందూర్‌గూడను వెంకటాపూర్ జీపీలో కొనసాగించాలని ఇటీవల కోర్టులో ఫిటిషన్ వేశామన్నారు. అధికారులు మ ళ్లీ పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని న్యాయస్థానం అధికారులకు ఆదేశా లు జారీ చేసి నెల రోజు కావాస్తున్న ఎలాంటి చర్యలు తీసు కోలేదన్నారు. ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌ను ఈ రెండు జీపీలకు వేరు వేరుగా వెలువరించడం పట్ల వందుర్‌గూడ్ గిరిజనలు ఆగ్రహం వ్యక్తం చే శారు. దీంతో తామంతా స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తున్నామని తీర్మానించారు. కార్యక్రమంలో వందుర్‌గూడ గిరిజనులు కోవ ధర్మరావు, మారుతీ, ఆడ చందు, కుంరం బాపురావు, పెంద్రం హేమంత్, సేడ్మకి తి రుపతి, గిరిజనులు పాల్గొన్నారు.

# విజయ్ దేవరకొండ కారుకు ప్రమాదం.. తృటిలో తప్పిన ముప్పు

జోగులాంబ గద్వాల: టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో విజయ్ దేవరకొండ పూర్తిగా సురక్షితంగా ఉ న్నారని తెలుస్తోంది. పుట్టపర్తి నుంచి హైదరాబాద్ వైపు వెళ్తుండగా జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి వద్ద పై ఈ ప్రమాదం జరిగింది. విజయ్ తన కారులో హైదరాబాద్ వైపు ప్రయాణిస్తుండగా.. మరో కారు వేగంగా ఓవర్‌టేక్ చేయడానికి ప్రయత్నించింది. ఈ క్రమంలో ఆ కారు విజయ్ వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో విజయ్ దేవరకొండ కారు పాక్షికంగా దెబ్బతింది. అయినప్పటికీ, విజయ్‌కి ఎలాంటి గాయాలు కాలేదని, ఆయన సురక్షితంగా ఉన్నారని తెలుస్తోంది. ప్రమాదం తర్వాత, విజయ్ దేవరకొండ మరో కారులో తన ప్రయాణాన్ని కొనసాగించారని తెలిసింది. ఈ ఘటనపై విజయ్ దేవరకొండ డ్రైవర్.. ఉండవెల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రమాదానికి కారణమైన వాహనం గురించి పోలీసులు విచారణ జరుపుతున్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదం గురించి తెలిసిన విజయ్ దేవరకొండ అభిమానులు ఆందోళన చెందినప్పటికీ, నటుడు సురక్షితంగా ఉన్నారని తెలియడంతో ఊపిరి పీల్చుకున్నారు. విజయ్ దేవరకొండ తన హైదరాబాద్ ప్రయాణాన్ని సురక్షితంగా కొనసాగించారు.



# సినిమా



## కంబ్యాక్ గ్యారెంటీ..

వరుణ్ సందేశ్, మధులిక వారణాసి జంటగా తెరకెక్కుతున్న చిత్రం “కానిస్టేబుల్”. జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో బలగం జగదీశ్ నిర్మిస్తున్నారు. విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ చిత్రంలోని ఓ ఐటమ్ సాంగ్ ను తెలుగు ఫిలిం ఛాంబర్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్ చేతులమీదుగా విడుదల చేశారు. అనంతరం భరత్ భూషణ్ స్పందిస్తూ, చిత్రం విజయవంతం కావాలని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, సెన్సార్ విజయవంతంగా పూర్తి చేసుకుని %ఖ/ూ% సర్టిఫికెట్ పొందడం చాలా సంతోషంగా ఉంది. నా కెరీర్ కు ఈ చిత్రం మరో మలుపు అవుతుందని అన్నారు.నిర్మాత బలగం జగదీష్ మాట్లాడుతూ, సెన్సార్ పూర్తి కావడం, అలాగే ట్రైలర్ కి వచ్చిన స్పందన నాకు చాలా సంతోషాన్ని కలిగించింది. ఈ నెల్ల 10న ఇలాంటి ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల తీర్పు కోసం వస్తున్నామని చెప్పారు. అలాగే ఇందులోని ఒక మంచి ఐటమ్ సాంగ్‌ను దసరా సందర్భంగా విడుదల చేశాం. దానికి కూడా మంచి స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు.దర్శకుడు ఆర్యన్ సుభాన్ %ూఖ% మాట్లాడుతూ, సినిమా అద్భుతంగా రూపుదిద్దుకుంది. ట్రైలర్ కు వచ్చిన స్పందనతోనే మేము సగం విజయం సాధించామని అనుకుంటున్నాం. 50 లక్షల మంది ట్రైలర్ చూడడం అంటే అది మామూలు విషయం కాదని అన్నారు. ఈ చిత్రంలోని ఇతర ముఖ్య పాత్రలలో దువ్వాసి మోహన్, సూర్య, రవి వర్మ, మురళీధర్ గౌడ్, బలగం జగదీష్, ప్రభావతి, కల్పలత, నిత్య శ్రీ, శ్రీ భవ్య తదితరులు తారాగణం.





## ఈ 7 ఫుడ్స్ నిమ్మరసంతో కలిపి తింటున్నారా..? అసలు విషయం తెలిస్తే షాకే..

నిమ్మకాయ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. ఇందులో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, డిటాక్సిఫై లక్షణాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. జీర్ణక్రియను మెరుగుపరచడం, చర్మ కాంతిని పెంచడం, బరువు తగ్గడానికి సాయపడటం వంటి మంచి గుణాలు నిమ్మకాయలో ఉన్నాయి. అయితే కొన్ని ఆహార పదార్థాలతో పాటు నిమ్మకాయను తీసుకుంటే మంచి ఎక్కువ కీడే చేస్తుంది. దీనివల్ల అలెర్జీలు, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలు వస్తాయి. నిమ్మకాయతో పాటు ఏయే ఆహారాలు తీసుకోకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.నిమ్మకాయతో కలిపి తీసుకోకూడని 7 ఆహారాలు

పసుపుజి

పసుపు, నిమ్మకాయ రెండూ శక్తివంతమైన సహజ మూలికలే. కానీ వీటిని కలిపి తీసుకోవడం వల్ల కొంతమందిలో చర్మ అలెర్జీలు, చికాకు లేదా కడుపు సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

తీపి పండ్లు

నిమ్మకాయలోని ఆమ్లం, తీపి పండ్లలోని సహజ చక్కెరలతో కలిసినప్పుడు కిణ్వ ప్రక్రియ మొదలవుతుంది. ఇది గ్యాస్, అజీర్ణం, ఉబ్బరం వంటి సమస్యలకు కారణమవుతుంది.

వెనిగర్, దోసకాయ, టమోటాలు

వెనిగర్, టమోటాలలో ఇప్పటికే యాసిడ్ ఉంటుంది. ఈ ఆహారాలకు నిమ్మరసం కలపడం వల్ల అసిడిటీ సమస్య పెరిగి, కడుపులో మంట లేదా గుండెల్లో మంట వంటి సమస్యలు వస్తాయి.

పాల ఉత్పత్తులు

నిమ్మకాయలోని ఆమ్లం పాలు లేదా పెరుగు వంటి పాల ఉత్పత్తులను త్వరగా విచ్ఛిన్నం చేస్తుంది. దీనివల్ల జీర్ణ సమస్యలు, గ్యాస్, ఆమ్లత్వం, కడుపులో బరువుగా అనిపించడం, కొన్నిసార్లు చర్మ ప్రతిచర్యలు కూడా రావచ్చు.

గుడ్లుజి

గుడ్లు ప్రోటీన్‌కు మంచి మూలం. అయితే గుడ్లతో కలిపి నిమ్మరసం తీసుకోవడం వల్ల ముఖ్యంగా పచ్చి లేదా తక్కువగా ఉడికించిన గుడ్లతో కలిపినప్పుడు కొంతమందిలో అలెర్జీలు లేదా జీర్ణ సమస్యలు వస్తాయి.

పుల్లని పండ్లు

నిమ్మకాయ, నారింజ, చింతపండు, మామిడి వంటి పండ్లన్నీ పుల్లని స్వభావం కలవి. వీటిని కలిపి తింటే కడుపులో అధిక ఆమ్లత్వం ఏర్పడుతుంది. దీనివల్ల కడుపు నొప్పి, అల్సర్లు వచ్చే ప్రమాదం ఉంది.

కారంగా ఉండే ఆహారాలు

కారంగా ఉండే ఆహార పదార్థాలతో నిమ్మరసాన్ని కలిపి తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థపై అదనపు ఒత్తిడి పడుతుంది. ఇది గ్యాస్, గుండెల్లో మంట, అల్సర్లకు దారితీస్తుంది. నిమ్మకాయను సరైన సమయంలో, సరైన ఆహారంతో తిన్నప్పుడే అది ప్రయోజనకరంగా ఉంటుంది. తప్పుడు ఆహార కలయికలు మంచి కంటే ఎక్కువ హాని చేస్తాయని గుర్తుంచుకోండి.



## కూల్ డ్రింక్స్ తాగితే ఈ సమస్యలు తగ్గుతాయా..?

భోజనం తర్వాత చాలా మంది ఎదుర్కొనే సాధారణ సమస్యలు గ్యాస్, అసిడిటీ. ఈ సమస్యల నుండి వెంటనే రిలీఫ్ పొందడానికి చాలామంది కూల్ డ్రింక్స్ లేదా సోడా తాగుతుంటారు. ఈ డ్రింక్స్ కొంతసేపు తాత్కాలిక ఉపశమనం కలిగించినా, ఇవి సమస్యకు శాశ్వత పరిష్కారం కాకపోగా దీర్ఘకాలంలో తీవ్ర నష్టం చేస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కూల్ డ్రింక్స్‌లో చక్కెర, కార్బన్ డయాక్సైడ్ వాయువు, ఆమ్లాలు, రసాయనాలు అధికంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి కడుపు, కాలేయానికి హానికరం అని స్పష్టం చేశారు.గ్యాస్ట్రిటిస్‌కు కోల్డ్ డ్రింక్ వాడితే ఏమవుతుంది..?

ఆమ్ల ఉత్పత్తి పెరుగుదల: కూల్ డ్రింక్స్ తీసుకోవడం వల్ల కడుపులో ఆమ్ల ఉత్పత్తి మరింతగా పెరుగుతుంది. ఇది అసిడిటీ సమస్యను తాత్కాలికంగా తగ్గించడం అటుంచితే మరింత పెంచుతుంది.

తాత్కాలిక రిలీఫ్: సోడాలోని గ్యాస్ బుడగలు బయటకు వచ్చినప్పుడు కొంత ఉపశమనం లభించినట్లు అనిపించవచ్చు. కానీ ఇది కేవలం భ్రమే. అధిక చక్కెర శాతం మధుమేహ వ్యాధిగ్రస్తులకు సమస్యలను పెంచుతుంది. దీర్ఘకాలంలో ఈ పానీయాలు జీర్ణవ్యవస్థ, కడుపు, కాలేయం, గుండెకు కూడా హానికరం.

వీరు కల్ డ్రింక్స్‌కు దూరం ఉండాలి..!

అసిడిటీ, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు ముఖ్యంగా ఈ కింది ఆరోగ్య సమస్యలు ఉన్నవారు కూల్ డ్రింక్స్ తాగడం చాలా ప్రమాదకరం. గ్యాస్ట్రిక్ అల్సర్లు, ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్, అలాగే అధిక బరువు లేదా షుగర్ ఉన్నవారు ఈ డ్రింక్స్ పూర్తిగా మానుకోవాలి.

## భారీగా తగ్గనున్న ఎలక్ట్రిక్ వాహనాల ధరలు..!

కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ సోమవారం మాట్లాడుతూ.. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల (%జుఎ%లు) ధరలు రాబోయే నాలుగు నుండి ఆరు నెలల్లో పెట్రోల్‌తో నడిచే వాహనాల ధరతో సమానంగా ఉంటాయని అన్నారు. ప్రస్తుతం పెట్రోల్‌తో నడిచే వాహనాలతో పోలిస్తే.. ఎలక్ట్రిక్ వాహనాల ధరలు అధికంగా ఉన్నాయి. దీంతో వాటి ధర తగ్గుతుందని ఆయన అన్నారు. ఇంధన దిగుమతులకు ఏటా రూ.22 లక్షల కోట్లు ఖర్చవుతున్నందున భారత్ శిలాజ ఇంధనాలపై ఆధారపడటం ఆర్థిక భారం ఉన్నత విద్యా సదస్సు 2025లో నితిన్ గడ్కరీ ప్రసంగిస్తూ.. రాబోయే 4-6 నెలల్లో ఎలక్ట్రిక్ వాహనాల ధర పెట్రోల్ వాహనాల ధరకు సమానం అవుతాయి. ఇంకా ఐదేళ్లలోపు, భారతదేశ ఆటోమొబైల్ పరిశ్రమను ప్రపంచంలోనే నంబర్ 1గా మార్చడమే మా లక్ష్యం అని మంత్రి అన్నారు. నేను రవాణా మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు భారత ఆటోమొబైల్ పరిశ్రమ పరిమాణం రూ.14 లక్షల కోట్లు. ఇప్పుడు భారత ఆటోమొబైల్ పరిశ్రమ పరిమాణం రూ.22 లక్షల కోట్లు అని ఆయన అన్నారు. ప్రస్తుతం అమెరికా ఆటోమొబైల్ పరిశ్రమ విలువ రూ.78 లక్షల కోట్లు ఉంటుందని అంచనా వేయగా, చైనా రూ.47 లక్షల కోట్లు, భారత్ రూ.22 లక్షల కోట్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

ఈవీ వర్సెస్ పెట్రోల్ వాహనం..?

ఉదాహరణకు మీరు టాటా నెక్సాన్ పెట్రోల్ వేరియంట్ ఎక్స్-షోరూమ్ ధర రూ.731,890 నుండి ప్రారంభమవుతుంది. అదే సమయంలో టాటా నెక్సాన్ %జుఎ% రూ.12.49 లక్షల నుండి ప్రారంభమవుతుంది. ఇది గణనీయమైన వ్యత్యాసాన్ని సూచిస్తుంది. %ూఖఎ%లు, హ్యాచ్‌బ్యాక్‌లు, వాణిజ్య ఎలక్ట్రిక్ వాహనాలు వంటి ఇతర విభాగాలలో కూడా ఇదే విధమైన ధోరణి కనిపిస్తుంది. సాంప్రదాయ ఇంధన వాహనాల కంటే %జుఎ% ధరలు ఎక్కువగా ఉంటాయి. కానీ, తాజాగా గడ్కరీ చెప్పిన విషయాన్ని బట్టి చూస్తే రానున్న కాలంలో ఈవీల ధరలు తగ్గొచ్చు.



## రోహిత్ శర్మకు మరో బ్యాడ్ న్యూస్ రానుందా?

భారత వన్డే జట్టు కెప్టెన్సీ నుంచి రోహిత్ శర్మను తప్పించడంతో రోహిత్ శర్మ శకం ముగిసినట్లేనని చాలా మంది భావిస్తున్నారు. ఆస్ట్రేలియా టూర్ కోసం జట్టును ప్రకటిస్తూ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్%ూ% శుభ్‌మన్ గిల్‌ను కొత్త వన్డే కెప్టెన్‌గా ప్రకటించారు. రోహిత్ కేవలం బ్యాట్స్‌మెన్‌గా కొనసాగుతాడని తెలిపారు. ఈ పరిణామాల మధ్య, భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ.. రోహిత్ శర్మకు త్వరలోనే మరో బ్యాడ్ న్యూస్ రాబోతుందని చెప్పడం సంచలనం సృష్టించింది.2027 వన్డే ప్రపంచ కప్ వరకు భారత జట్టుకు ఎక్కువ వన్డే మ్యాచ్‌లు లేవని సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డారు. కాబట్టి రోహిత్ శర్, విరాట్ కోహ్లీ తమ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవాలంటే దేశవాళీ క్రికెట్‌లో చురుకుగా ఉండాలని ఆయన అన్నారు. స్పోర్ట్స్ తక్?తో జరిగిన సంభాషణలో సునీల్ గవాస్కర్‌ను “రోహిత్ శర్మ విషయంలో ఇంకా ఏమైనా బ్యాడ్ న్యూస్ రావచ్చా?” అని అడిగినప్పుడు, ఆయన అవును అని సమాధానం ఇచ్చారు.

సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ.. “అవును, కచ్చితంగా వస్తుంది. మీరు (రోహిత్ శర్మ) నిబద్ధతతో లేకపోతే, మీరు రాబోయే 2 సంవత్సరాలకు సిద్ధంగా ఉంటారా లేదా అని నిర్ణయించుకోలేకపోతే, బ్యాడ్ న్యూస్ కోసం సిద్ధంగా ఉండండి. మీరు కేవలం వన్డేలు మాత్రమే ఆడితే, మీకు ఎక్కువ ప్రాక్టీస్ అవసరం అవుతుంది. విజయ్ హజారే ట్రోఫీ వంటి టోర్నమెంట్‌లలో పాల్గొనాలని వారికి కూడా తెలుసు” అని అన్నారు.భారత దిగ్గజం గవాస్కర్ ఇంక ఏం చెప్పారంటే రోహిత్ శర్మ ఇప్పుడు కేవలం వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడతాడు..కానీ 2027 ప్రపంచ కప్ వరకు టీమిండియాకు ఎక్కువ వన్డే మ్యాచ్‌లు లేవు. ఈ పరిస్థితుల్లో ప్రపంచ కప్ లాంటి పెద్ద టోర్నమెంట్‌కు అవసరమైనంత ప్రాక్టీస్ రోహిత్ శర్మకు లభించదు. రోహిత్ జట్టులో స్థానం పక్కా కానందువల్లే శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా చేసే నిర్ణయం తీసుకుని ఉండవచ్చని గవాస్కర్ అన్నారు. ఎవరికైనా జట్టు ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత అని ఆయన నొక్కి చెప్పారు.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..